www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 ఫిబ్రవరి 2025

ఓటర్లకు యాజమాన్యాలు మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలు ఫిబ్రవరి 27వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు లేదా ఇతర ప్రయివేటు సంస్థల యాజమాన్యాలు / అధికారులు తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు / కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కార్యాలయానికి / పని ప్రదేశానికి ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి, షిఫ్టుల మార్పు, కొంత సమయం మేర విధుల నుంచి మినహాయింపు ఇవ్వడం వంటి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్.మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశించారు.

ముగిసిన ప్రచారం

- 27న గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- ప్రలోభాలకు తెర లేపిన కూటమి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. చివరి రోజున అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల తరుపున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రచారం చేయగా పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు తరుపున ప్రజా సంఘాల నాయకులు, ఆయన అభిమానులు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నెల 27న పోలింగ్ జరుగనుంది. రెండు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనూ అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ ఎంఎల్‌సి స్థానానికికి పిడిఎఫ్ అభ్యర్థి దిట్ల వీరరాఘవులు, కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌తో పాటూ మొత్తంగా 35 మంది బరిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో మద్యం షాపులు మూతబడ్డాయి.

పిడిఎఫ్, కూటమి మధ్యే ప్రధాన పోటీ..?

35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా పిడిఎఫ్, కూటమి మధ్యనే పోటీ ఉన్నట్టు అందరూ భావిస్తున్నారు. పిడిఎఫ్‌కు ఆది నుంచి గట్టి పునాది ఉంది. అంతే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లతో పాటూ పలు ప్రజాసంఘాలు ఆయనకు మద్దతుగా ఉన్నాయి. అంతేకాకుండా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, వారి నిబద్ధతకు ప్రజల్లో మంచి పేరు ఉందే. ఇదే వారిని గెలుపుబాటలో నడిపిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. మరో పక్క కూటమి అభ్యర్థి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. అధికార పార్టీ కావడంతో యంత్రాంగం మద్దతుతోనే ప్రచారం నిర్వహించారు. పిఠాపురంలో ఏకంగా కమిషనర్ స్వయంగా ప్రచారంలో పాల్గొనడంపైనా పలు విమర్శలు వినిపించాయి. నామినేషన్ నుంచి ఇప్పటి వరకూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపైనా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మరో వైపు మాజీ ఎంపీ హర్షకుమార్ కుమారుడు బరిలో ఉన్నాడు. కొన్ని ఓట్లను చీలుస్తారని భావిస్తున్నా, ఇది పెద్దగా ప్రభావం చూపదనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

పురుష ఓటర్లే అధికం...

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఓటర్లలో పురుష ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తంగా 3,14,984 మంది పట్టభద్రుల ఓటర్లున్నారు. ఇందులో 1,83,347 మంది పురుష ఓటర్లు, 1,31,618 మంది మహిళా ఓటర్లు, 19 మంది ఇతర ఓటర్లున్నారు.

ఈనెల 27న పోలింగ్ జరుగనుంది. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో 113 మండలాల్లో పోలింగ్ జరుగనుంది. దీని కోసం 440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రిని ఆయా రెవెన్యూ డివిజనల్ కేంద్రాలకు ఇప్పటికే తరలించారు. వాటిని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. బుధవారం ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద వీటిని అందజేయనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్‌ను నియమించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఇవే....

తూర్పుగోదావరి జిల్లా : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల

కాకినాడ జిల్లా : కాకినాడ ఎంసి.లారిన్ హైస్కూల్, పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా : అమలాపురం అగ్రహారంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, రామచంద్రాపురంలోని విఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల, కొత్తపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఎఎస్ఆర్ జిల్లా : రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసు, చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయం

పశ్చిమగోదావరి జిల్లా : భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కార్యాలయాలు

ఏలూరు జిల్లా : ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం

ప్రలోభాల వల

ప్రచారానికి తెరపడటంతో అధికార పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. ఇప్పటికే టిడిపి నాయకులు ఆయా పట్టభద్రుల ఓటర్లకు ఫోన్లు చేసి ప్రలోభపెడుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం, కడియం ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది. దీనిపై పిడిఎఫ్ అభ్యర్థి అనుచరులు ఎలక్షన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భారీగా ప్రలోభపెట్టేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే అన్ని సరంజామా సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత

- జగ్గరాజుపేట ఎంపిపి పాఠశాలలో ఘటన
- ఆసుపత్రిలో కోలుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన మంగళవారం చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేట ఎంపిపి పాఠశాలలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎంపిపి పాఠశాలలో 26 మంది విద్యార్థులక గాను మంగళవారం 14 మంది విద్యార్థులు పాఠశాలలో రాగిజావ తాగి, పులిహోర తిన్నారు. అనంతరం విద్యార్థులలో 14 మంది విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు మధ్యాహ్నం భోజనం నిర్వాహకురాలు నిర్వాకంతో వంట చేయడం వల్లే ఆహారం కలుషితమైందని ఆరోపించారు. సర్పంచ్ ఇసుకపట్ల జయమణి, సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు, మండల విద్యాశాఖ అధికారి ఎస్.సత్య కృష్ణ విద్యార్థుల అస్వస్థతకు కారణాలను హెచ్ఎం వరలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు మాదే దుర్గసాయి, నిహారిక నిరోషా,రేణుక, అభిలాష్, పోతుల సుధాకర్, అర్జున్, నాగసత్య, బడుగు నిహారిక, నాతి దినేష్, దాసరి యోహన్ తేజ, మధుర ధనుష్‌లను ఎస్.యానాం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ లోవసుధ ప్రాథమికంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం వెంటనే తమకు తెలియపరచకపోవడంపై ఎంఇఒ సత్య కృష్ణ హెచ్ఎం వరలక్ష్మిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న వైద్య సేవలు

విద్యార్థులను పరామర్శించిన ఆర్‌డిఒ, ఎంఎల్ఎ, డిఇఒ

అమలాపురం: ఉప్పలగుప్తం మండలం జగ్గరాజుపేట పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థిని, విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైయ్యారు. వీరిలో ఏడుగురు విద్యార్థులు డిశ్చార్జ్ అయ్యారు. మిడ్ డే మీల్స్ వర్కర్ పులిదిండి సుజాత కుటుంబంలో కార్యక్రమం ఉందని ఉదయాన్నే రాగిజావ, పులిహోర చేసి వెళ్లిపోగా వాటిని తీసుకున్న విద్యార్థులు వాంతులు కడుపు నొప్పులతో అస్వస్థతకు గురయ్యారని, అస్వస్థకు కారణమైన ఆమెపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆర్‌డిఒ కె.మాధవి, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, డిఇఒ షేక్ సలీం భాష పరామర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ అస్వస్తతకు గురైన వారిలో ఏడుగురు విద్యార్థులు ఆరోగ్యం మెరుగుపడడంతో డిశ్చార్జ్ అయ్యారన్నారు. మరో ఏడుగురు చికిత్స పొందుతున్నారని వీరు కూడా ఆరోగ్యం మెరుగుపడిన వెంటనే డిశ్చార్జ్ చేస్తారన్నారు. అదేవిధంగా విద్యార్థుల అస్వస్థతకు కారణమైన మిడ్ డే మీల్స్ వర్కర్ ను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు తీసివేసి, వేరే వారిని నియమిస్తామన్నారు. అదేవిధంగా ఆమెపై చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న డిఇఒ

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అమలాపురం ఆర్‌డిఒ కె. మాధవి సూచించారు. మండలానికి సంబంధించి నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆర్‌డిఒ కె.మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ సి ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, మౌలిక సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా అని వివరాలను ఆర్‌డిఒ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డిఒ వెంట ఎంపిడిఒ ట. శ్రీ వెంకటాచార్య, తహశీల్దార్ ఎంవి. సుబ్బలక్ష్మి, ఎస్ఐ డి.జ్వాలా సాగర్, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం లో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

సంరక్షణపై బాలికలకు శిక్షణ

ప్రజాశక్తి - అల్లవరం

గోడి బాలికలు గురుకుల పాఠశాలలో సమగ్ర శిక్ష రాణి లక్ష్మీభాయ్ ఆత్మ రక్ష ప్రశిక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.కిరణ్మయి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సరిత ఆధ్వర్యంలో బాలికలకు ఆత్మ సంరక్షణకు సంబంధించి శిక్షణ తరగతులు మూడు రోజులు నిర్వహించామని అన్నారు. విద్యార్థినులకు ఆకాతాయిలు నుండి ఏవిధంగా రక్షించుకోవాలి , ఆత్మ స్థైర్యాన్ని ఏవిధంగా పెంపొందించుకోవాలి అనే అంశంపై శిక్షణ అందించామని ప్రిన్సిపల్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

నేడు 'మడికి' కూరగాయల మార్కెట్‌కు సెలవు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలం మడికి శ్రీఅభయ ఆంజనేయ అంతర్రాష్ట్ర రైతు కూరగాయల మార్కెటుకు మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈ నెల 26న బుధవారం సెలవు ప్రకటించినట్లు కూరగాయల మార్కెట్ కమిటీ మంగళవారం వెల్లడించారు. ప్రతి ఏటా శివరాత్రిని పురస్కరించుకుని భారీ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ ఏడాది కూడా కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో జాతీయ రహదారి పక్కన భారీ ఎత్తున అన్నదానం నిర్వహిస్తామన్నారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గల వివిధ జిల్లా నుండి వచ్చే రైతులు, వ్యాపారులు బుధవారం మార్కెట్ సెలవును గమనించాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించి యాత్రికులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అన్న దాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ కోరింది. కార్యక్రమంలో పాలూరి సత్తిబాబు, చెల్లబోయిన సింహాచలం, దొండపాటి సుబ్బరాజు, దొండపాటి వెంకటేశ్వరరావు, పర్వతనేని వెంకట రామారావు, అందే బుజ్జి, కొత్తపల్లి పాపారావు, నల్లా వీరబాబు, అయినవిల్లి నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసు, అయినవిల్లి సత్తిబాబు, కరాటే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం

సేవ్‌ద పీపుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమ అభినందనీయమని జెసి టి.నిషాంతి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు డి. ముప్పవరానికి చెందిన సానం రేవంత్ నాగ షణ్ముఖ విద్యాభ్యాసం కోసం ట్రస్టు రూ.10 వేల సాయాన్ని ప్రకటించింది. ఈ సాయాన్ని జెసి చేతుల మీదుగా ట్రస్ట్ ప్రతినిధులు అందించారు. ట్రస్టు ప్రతినిధి సుంకర సుధీర్, మానస సుప్రియలు మాట్లాడుతూ నిడదవోలు మండలం డి.ముప్పవరం గ్రామానికి చెందిన సానం శ్రీనివాసరావు, అనంత కుమారి దంపతుల కుమారుడు షణ్ముఖ ఐదో తరగతి నారాయణ స్కూల్లో చదువుతున్నాడని అన్నారు. షణ్ముఖ తండ్రి శ్రీనివాసరావు కరోనా సమయం లో చనిపోవడంతో కుటుంబం ఇబ్బందులు పడిందన్నారు. కుమారుడు విద్యాభ్యాసం నిమిత్తం ట్రస్టును ఆశ్రయించారన్నారు. వీరి యొక్క ఆర్థిక సామాజిక పరి స్థితులపై ట్రస్టు పరిశీలన చేసి ఆర్థిక సాయాన్ని ప్రకటించి నారాయణ స్కూల్ పేరున చెక్కును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజు తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

రాఘవులు గెలుపు అత్యంత అవసరం

ప్రజాశక్తితో ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి

శాసన మండలిలో పిడిఎఫ్ ప్రాతినిధ్యం పెంచేందుకు మద్దతివ్వండి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో పెద్దల సభగా ఉన్న రాజ్యసభ, రాష్ట్రంలో శాసనమండలిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడ డబ్బున్నవాళ్లు, పెత్తందారులు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయి. సామాజిక అవసరాలకు అవసరమైన చట్టాలు కాకుండా డబ్బున్న వాళ్లకు అనుకూలంగా చట్టాలు రూపొందించుకుంటాయనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ శాసనమండలిలో కూడా మేధావి వర్గం ఉండాలని ఐదు ఉపాధ్యాయ ఎంఎల్‌సి, మరో ఐదు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిలను ఎన్నుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే ఈ పది స్థానాల్లో ఏడు స్థానాలు రాజకీయ కార్పొరేట్లు కైవసం చేసుకున్నారు. పిడిఎఫ్ ఉంటే ప్రజా సమస్యలు, సామాజిక సమస్యలతోపాటు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలతోపాటు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న వారికి రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నాను. 2007 నుంచి ఇప్పటివరకూ పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజాస్వామ్య విలువలు కలిగి నీతినిజాయతీగా పనిచేస్తారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా శాసనమండలిలో గొంతెత్తడంతో పాటు ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్షంగా బాసటగా నిలుస్తారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉంది. రాజకీయాలకు అతీతంగా సమాజం మొత్తం గురించి ముఖ్యంగా విద్య, ఉపాధి రంగం గురించి స్వతంత్రంగా ఆలోచించగలిగి ప్రభుత్వానికి సూచనలు చేయగలిగే వ్యక్తిని గ్రాడ్యుయేట్లు అందరూ కలిసి ఎన్నుకోవాల్సి ఉంది. స్వతంత్ర మేధావులు అవసరం. అందువల్ల మేధావి వర్గానికి చెందిన గ్రాడ్యుయేట్లు మేధావి, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన అనుభవజ్ఞుడు, నిజాయతీపరుడు, నిర్భయుడు అయిన దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

ఉద్యమాలే రాఘవులుకు ఊపిరి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం టేకి గ్రామానికి చెందిన దిడ్ల వీర రాఘవులు (డివి.రాఘవులు) ఉద్యమాలే ఊపిరిగా జీవించారు. 40 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా పనిచేశారు. 10 ఏళ్లపాటు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా, 12 ఏళ్లు జిల్లా కార్యదర్శిగా, ఐదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. మరో రెండేళ్లు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రెండేళ్ల పాటు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2018 నుంచి ప్రస్తుతం వరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెఎసి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 35 ఏళ్లు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. యుటిఎఫ్ చేపట్టిన ప్రతి పోరాటంలో భాగస్వామిగా ఉన్నారు. ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అందరిలో ఒకడిగా మెలుగుతూ ముందుకు సాగుతున్నారు.

కూటమి ప్రభుత్వ వ్యతిరేక పవనాలే పిడిఎఫ్ గెలుపునకు పునాది

కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో అటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల్లో కూడా కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు ఓటర్లు మద్దతు లభిస్తోంది. ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు, సంస్థల పెంపుకోసమే పనిచేశారు తప్ప హక్కులు, సమస్యల కోసం పనిచేసిన వారు ఒక్క పిడిఎఫ్ తప్ప ఎవరూ లేరు. 2007 నుంచి సుమారు 18 ఏళ్ల పాటు పిడిఎఫ్ తరపున పోటీ చేసి గెలిచి ప్రజా సమస్యలపై పోరాడారు. అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్, వాలంటీర్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల సమస్యలపై ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో సిద్ధమైన కీడా ప్రాంగణం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మహాశివరాత్రి సందర్భంగా గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం నుంచి శనివారం రోజు నాలుగు రోజులపాటు ఎఎస్ఆర్(అరిగెల శ్రీరంగయ్య) మెమోరియల్ స్టేట్ మెన్ వాలీబాల్ టోర్నమెంట్ జరగనున్నాయి. రాష్ట్రస్థాయిలో ఫ్లడ్ లైట్ కాంతుల్లో డే అండ్ నైట్ నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు కావడంతో క్రీడా ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. క్రీడాభిమానులు తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్యాలరీలు ఏర్పాటు చేశారు వాలీబాల్ పోటీల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు అధికారులు హాజరుకానున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ వాలీబాల్ పోటీల్లో కస్టమ్స్ (ముంబై), ఇన్ కంటాక్స్ (అహ్మదాబాద్, గుజరాత్), ఎన్‌సిఒ (త్రివేండ్రం కేరళ), ఈస్ట్రన్ రైల్వే (పశ్చిమబెంగాల్), ఇండియన్ బ్యాంక్ (చెన్నై), ఐసిఎఫ్ (తమిళనాడు) జట్టులు తలపడనున్నాయి. టోర్నమెంట్ విజయవంతానికి టోర్నమెంట్ గౌరవ అధ్యక్షులు ఎంఎల్ అయితాబత్తుల ఆనందరావు, టోర్నమెంట్ అధ్యక్షులు మాజీ జడ్‌పిటిసి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి అరిగెల నరేష్, ముఖ్య సలహాదారు టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్,సలాది నాగరాజు,సంయుక్త కార్యదర్శులు గుత్తుల శ్రీనివాస్, గుత్తాల సుభాష్ చంద్రరావు,కోశాధికారి గనిశెట్టి తాతాజీ ,సాంకేతిక సలహాదారు ఉంద్రు సుబ్బారావు(రాజబాబు), కార్యనిర్వాహక కార్యదర్శి,పిడి,గొలకోటి ఫణీంద్ర కుమార్ కార్యవర్గ సభ్యులు కృషి చేస్తున్నారు.

పోటీలకు సిద్ధమైన గొల్లవిల్లి క్రీడా ప్రాంగణం

టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేశాం. క్రీడాభిమానులు వీక్షించేందుకు ఇబ్బందులు లేకుండా గ్యాలరీలు ఏర్పాటు చేశాం. తొలుత రాష్ట్రస్థాయి మెన్ వాలీబాల్ పోటీలు నిర్వహించాలనుకున్నప్పటికీ ఆఖరి రెండు రోజులు మెన్ వాలీబాల్ పోటీలతో పాటు అందరి సహకారంతో ఉమెన్ వాలీ బాల్ పోటీలు కూడా నిర్వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో ఎంత ఖర్చయినావాలీబాల్ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టాం. **-దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టోర్నమెంట్ అధ్యక్షులు**

వివేకానంద స్కూల్లో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎంఇఒ తదితరులు

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - రాజోలు

విజ్ఞానోత్సవం పేరుతో మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల లో మంగళవారం నిర్వహించిన వార్షిక సైన్స్ ఎక్సిబిషన్ ఆందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని విశ్వేశ్వరాయపురం ఎంపిటిసి సభ్యులు గుబ్బల సత్యనారాయణ, మండల విద్యాశాఖాధి కారిణి విజయశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో మలికిపురం ఎస్ఐ సురేష్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలను వీక్షించారు. ఇటీవల రాష్ట్ర పతి ప్రసంశలు అందుకున్న వివేకానంద విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఇఒ మాట్లాడుతూ విజ్ఞాన దాయకంగాను, పిల్లలలో ఉన్న సృజనాత్మక ఆలోచనలు వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయన్నారు. పిల్లలను ప్రతీ సంవత్సరం ఈ విధంగా ప్రోత్సహిస్తున్న స్కూల్ కరెస్పాండంట్ ప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రతీ సంవత్సరం తమ పాఠశాల లో ప్రతీ సంవత్సరం సైన్స్ ఎక్సిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు కరెస్పాండంట్ పివివి.వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 170 నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఫొటోగ్రాఫార్ బీర అశోక్, సోషల్ వర్కర్ బోనంరాజు, తాడి సహదేవ్, నల్లి శివ, గెడ్డం ఫిలిప్ రాజు, రాజబాబు, నక్కా రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీపై ప్రత్యేక దష్టి సారించాలని డిఎల్‌పిఒ పి.బొజ్జిరాజు సూచించారు. పుల్లేటికుర్రు సంపద తయారీ కేంద్రం వద్ద సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం వర్మీ కంపోస్ట్ తయారీపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి చెత్త అంటే ఏమిటి, వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ, వాటి ప్రయోజనాలు తదితర అంశాలపై ఎంపిడిఒ జివి.సరోవరరావు అవగాహన కల్పించారు. గ్రామాలలో ఇళ్ల నుంచి తడి,పొడి చెత్త కేటాయింపు, వాటిని సంపద కేంద్రాలకు తరలించే విధంగా ఇఒపిఆర్‌డి జి.భీమారావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు పంచాయతీ కార్యదర్శి డి.లక్ష్మీపతి, మాచవరం కార్యదర్శి కెవివి. సత్యనారాయణ, కె.సత్యవేణి, వి.తాతాజీ, ఆర్‌వై.చంటి, పిఎస్.బ్రహ్మాజీరావు, కె.వెంకటేశ్వరరావు, పి.గౌరీదేవి, డి.నళిని, డి.డి.వరలక్ష్మి, కె.రామకష్ణ, డివివి.బాలాజీ, ఎల్.గణేశ్వరరావు, ఎస్.హెచ్.జి.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుల్లేటికుర్రులో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి లు

మెరుగైన సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు. మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆచంట మండలం కరుగోరుమిల్లికి చెందిన కంఠంశెట్టి సత్యకృష్ణ వారి కుటుంబ సభ్యులు రూ.30,116 ఆలయ డిసికి అందజేశారు.

మాట్లాడుతున్న కోర్స్ డైరెక్టర్

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి శిక్షణా ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోర్స్ డైరెక్టర్, మండల విద్యాశాఖధికారి ఆర్.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లోని విద్యార్థుల మానసిక, ఆరోగ్య స్థితిగతుల ఆధారంగా పూర్వ ప్రాథమిక విద్యను సులభరీతిన బోధించడం ద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చునని వివరించారు. విద్యార్థుల్లో భాషా, సంఖ్యా పరిజ్ఞానాన్ని పునాది అభ్యాసనాన్ని సులభరీతినా బోధించడానికి జ్ఞానజ్యోతి కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఆరు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా శిక్షణలో పాల్గొన్న 81 మంది అంగన్ వాడీలకు బోధనోపకరణ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ విమల, డిఆర్‌పిలు నాగరాజు, హిమబిందు, పల్లవి, దేవి లతో పాటు మండల వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌ట్యాం అందుకుంటున్న విద్యార్థిని

ల్యాప్‌టాప్‌ల బహూకరణ

ప్రజాశ క్తి - రామచంద్రపురం

రామచంద్రపురానికి చెందిన ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థినిలు గోడి మౌనిక, ఆరంగి మల్లేశ్వరి లకు రూ.1.90 లక్షలు విలువైన రెండు ల్యాప్‌టాప్‌లను మంగళవారం సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకూడదనే ఆశయం మేరకు ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. సత్యంకు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా స్వామి వారి కల్యాణం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండంలోని అంగర, పడమర కండ్రిక ఉయ్యాల జంపాల క్షేత్రం వద్ద మంగళవారం అన్నపూర్ణ సమేత త్రయంబకేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం ఆలయ కమిటీ నిర్వాహకులు, సర్పంచ్, తిరునాతి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిదంపతులతో పాటు 15 మంది దంపతులతో వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ యాత్రికులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. మహాశివరాత్రి రోజు బుధవారం ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహిస్తారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, యాత్రికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్‌తో సాగునీటికి అవస్థ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎగువ నుంచి దిగువకు ప్రవహించే పంట కాలువలు చెత్త డంపింగులుగా మారి సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. చింతలూరు నీటి సంఘం పరిధిలో చెత్తాచెదారంతో నిండి ఉన్న పంట కాలవలను మంగళవారం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరిస్థితిని గమనించి పంచాయతీ సిబ్బంది, అధికారుల దష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయినా వారు పట్టించుకోవడం లేదన్నారు. పారిశుధ్య సిబ్బంది సేకరిస్తున్న చెత్తను ఎస్‌డబ్ల్యుసి కేంద్రాలకు తరలించి వర్మి కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆయన కోరారు. ఆ విధంగా చేస్తే రైతులకు మేలు చేసిన వారు అవుతారని ఆయన అన్నారు.

అవగాహనతోనే నేరాల నియంత్రణ

ప్రజాశక్తి - అంబాజీపేట

పి.ప్రదీప్తి, ట్రైనీ డిఎస్పి

మాయమాటలు నమ్మి మోసపోయే వారిని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్యం చేస్తే సైబర్, తదితర నేరాలు తగ్గించవచ్చని ట్రైనీ డిఎస్పి పేదాడ ప్రదీప్తి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఉపాధ్యాయుల నుంచి విద్యార్థులు, ప్రజలలో నెలకొన్న వివిధ కోణాలలో ఏర్పడుతున్న ప్రజా సమస్యలను పోలీసు వ్యవస్థ ద్వారా అవగాహన కల్పించి పరిష్కరించవచ్చనే ఉద్దేశంతో పోలీసు శాఖలో చేరానన్నారు. నా స్వస్థలం శ్రీకాకుళం అని తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులు కనుక తాను క్రమశిక్షణ, సత్ప్రవర్తన లతో విద్యనభ్యసించానని అన్నారు. 2022 లో గ్రూప్-2 లో తొలిసారిగా ఎక్సైజ్ శాఖలో ఎస్ఐగా విధులు నిర్వహించానన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన పెంచి ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో సివిల్ పోలీస్ వైపు దృష్టిసారించి 2023లో గ్రూప్-1లో డిఎస్పి ర్యాంకుకు ఎంపికై అనంతపురంలో ట్రెనింగ్ తీసుకుంటూ కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎఎస్ఐగా ఆరు వారాల పాటు విధులు నిర్వహించానన్నారు. పి.గన్నవరం సిఐ కార్యాలయంలో ఎస్‌హెచ్‌ఒ బాధ్యతలో జూలై నెలాఖరు వరకూ శిక్షణ పొందుతున్నానని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ లో పట్టు సాధించడంతో పాటు సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా తదితర సమస్యలపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రదీప్తి తెలిపారు. జిల్లా ఎస్పి పర్యవేక్షణలో కొత్తపేట డిఎస్పి ఎస్.మురళీమోహన్, పి.గన్నవరం సిఐ ఆర్.భీమరాజు, అంబాజీపేట ఎస్ఐ కె.చిరంజీవి, స్టేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరి సహకారంతో ఈనెల 26 న శివరాత్రి, 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఈ శిక్షణ అంశాలు విధి నిర్వహణలో ఎంతో ఉపయోగ పడుతాయన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ బోర్డ్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల సన్నద్ధతపై జెసి టి.నిషాంతి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల్లో సిసి కెమెరాలు పటిష్ట నిఘా కొరకు ఏర్పాటు చేస్తామని, పరీక్ష హాల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాపీయింగ్ వంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు సిపి కెమెరాలు ఆన్లైన్ స్క్రీనింగ్ అనుసంధానంతో విషయం తెలుస్తుందని వాటి నిరోధానికి వెంటనే క్షణాల్లో చర్యలు తీసుకుంటామన్నారు. సమాచార శాఖ, పోలీస్ అధికారులు సమన్వయంతో ఫేక్ న్యూస్ అంశాలపై తక్షణమే స్పందిస్తూ విచారించి ప్రచారాన్ని నిలుపుదల చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వనుం సోమశేఖరరావు మాట్లాడుతూ జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 27,313 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ బోర్డు పబ్లిక్ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ రాజకుమారి, డిఎస్‌పి ప్రసాద్, జిల్లా పరిషత్ కమిటీ డిఇసీ-1 వై.లక్ష్మణరావు, ప్రత్యేక అధికారి కెఎస్‌విఎస్.యేసు బాబు, డిఇఒ షేక్ సలీం బాషా, స్క్వాడ్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేను గడువులోగా పూర్తిచేయాలి

రీసర్వే ప్రక్రియను సజావు గా నిర్దేశిత గడువులోగా ప్రక్రియలు పూర్తి చేయాలని జెసి టి. నిషాంతి అధి కారులను ఆదేశించారు. మంగళవారం అమరా వతి నుండి భూ పరిపా లన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి, అదనపు కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో నిర్వ హించి రెవెన్యూ సద స్సులు రీ సర్వే ఆక్ర మణలు రెగ్యులరైజేషన్ వంటి అంశాలలో సాధించిన పురోగతిపై సమీక్షించారు .ఈ వీడి యో కాన్ఫరెన్స్ అనం తరం జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ భూమిపై కచ్చితత్వంతో. రైతులతో నేరుగా మా ట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికా రులు, సిబ్బంది సమన్వ యంతో కృషిచేయాలని ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియలలో పెండింగ్ అంశాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. భూ రికార్డుల స్వచ్ఛకరణ పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. నిర్దేశిత గడువులలోగా ప్రక్రియలను పూర్తిచే యాలని ఆమె స్పష్టం చేశారు.. జిల్లావ్యాప్తంగా 17 గ్రామాలలో రీ సర్వే నడు స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ రాజకుమారి, ఎస్‌డిసి కృష్ణమూర్తి, డిటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాధురి కుటుంబాన్ని ఆదుకోవాలి

మానవ హక్కుల వేదిక డిమాండ్

ప్రజాశక్తి - అల్లవరం

చిన్నారిని పరామర్శిస్తున్న ముత్యాల శ్రీనివాసరావు

విద్యుత్తు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కుడిచేతి భుజం వరకు పోగొట్టుకుని వికలాంగురాలైన కేతా లాస్య మాధురి కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. విద్యుత్తు అధికారులు ఇప్పటివరకు ఎటువంటి సహాయము అందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేసింది. మంగళవారం గోడి గ్రామంలో గాయాలు పాలైన లాస్య మాధురి కుటుంబ సభ్యులను మానవ హక్కుల వేదిక కార్యవర్గ సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లాస్య మాధురి తండ్రి వెంకటరమణ వికలాంగుడు. కుటుంబ పోషణకు తల్లి రమాదేవి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. లాస్య మాధురితో పాటు తల్లి రమాదేవి కూడా విద్యుత్తు గాయా లతో మంచానికే పరిమితమైనదాని, ఆమె కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. పోషించే తల్లి గాయాలు పాలవడం, తండ్రి వికలాంగుడు కావడంతో రమాదేవి, ఆమె కుమార్తె చిన్నారి లాస్య మాధురి రమాదేవి తల్లిదండ్రుల ఇంటి వద్ద జీవనం సాగిస్తున్నారు. నాలుగైదు ఇండల్లో పని చేసుకుని జీవించే రమాదేవి గాయాలతో మూలన పడిపోవడం ఆర్థిక ఇబ్బందులకు ఏమి చేయాలో తెలియనిస్థితిలో ఆ కుటుంబం ఉంది. సొంత ఇల్లు లేక అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్నారు. ముత్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంఘటన జరిగి నెల రోజులు దాటినా విద్యుత్ అధికారుల ఎటు వంటి సహాయం అందించకపోవడం విద్యుత్ అధికా రులు నిర్లక్ష్యమేనని అన్నారు. లాస్య మాధురి కుటుం బానికి సరైన న్యాయం జరగకపోతే, న్యాయం కోసం ఉద్యమం చేపడతామని, తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి లాస్య మాధురి కుటుంబాన్ని ఆదుకోవాల న్నారు. రెవెన్యూ యంత్రాంగం స్పందించి రమాదేవి కుటుంబానికి పట్టా భూమి కల్పించి, ఇంటి నిర్మాణం చేయాలని, లాస్య మాధురికి వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని మానవ హక్కుల వేదిక కోరుతుందన్నారు .

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఆర్థిక సాయం అందజేస్తున్న సతీష్, నాయకులు

ఇటీవల విలసవిల్లిలో నిరుపేద కుటుం బానికి చెందిన చేనేత కార్మికుడు నల్లా వీర్రాజు మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఉప్పుగంటి సుబ్రహ్మణ్యం(ఎన్ఆర్ఐ), పుత్సల ఏసు, దాసరి శర్మ, అడబాల సురేష్, అత్తిలి గోపి, కాశిన అప్పారావు, బళ్ల లక్ష్మణ్ మారిశెట్టి బుజ్జి తదితరులు రూ.10 వేలు సమకూర్చారు. ఈ సాయాన్ని మంగళవారం మృతిని భార్య పోలమ్మకి అందజేశారు. ఆర్థిక సాయం అందించిన పోలమ్మ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రక్షిత మంచినీటి సరఫరా పథకం పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక మున్సిపల్ ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిల్ సభ్యులంతా వెల్ల గ్రామంలో వున్న రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు. పట్టణ పరిధిలో కలుషిత నీరు వస్తోందని ప్రజలనుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు అందరూ వెళ్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను మంగళవారం పరిశీలించారు, ప్లాంట్ లో శాన్డ్ బెడ్లు, క్లారిఫైలను, లో లిఫ్ట్ పాంపు, క్లీర్ వాటర్ పంపు హౌస్, కొబ్బరి మొక్కలు, వివిధ రకాల ఫలాలకు చెందిన మొక్కలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు పరిశు భ్రమైన రక్షిత మంచినీటిని అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని ఛైర్‌పర్సన్‌కు విజ్ఞప్తి చేశారు. రంగు మారిన నీళ్ళు రావడం గమనించి, వెంటనే మరమ్మతులు చేయాల్సిందిగా సూచించారు. రక్షిత మంచినీటి సరఫరా లో తలెత్తుతున్న సమస్యలు వాటి పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజినీర్లను రప్పించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, డి ఈ శ్రీకాంత్, వైస్ ఛైర్మన్ కోలమూరి శివాజీ, చీఫ్ విప్ వాద్రేవు సాయి ప్రసాద్ కౌన్సిలర్లు అంకం శ్రీనివాస్, కేతా శ్రీను, నల్లా అంజమ్మ, తోట అమ్మాజీ, పెంటపాటి దేవి, పోతంశెట్టి శ్యామలత , బాసిన నాగమణి, కోటిపల్లి లక్ష్మీ శివాజీ, బావాలు మంగామణి, గాదె సీతామహాలక్ష్మి, షేక్ మస్తాన్, తదితరులు ఉన్నారు.

ఈశ్వరీబాయి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

భారత రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా, అంబేద్కరైట్ గా, మహిళల హక్కుల కోసం పోరాడిన యోధురాలు ఈశ్వరీబాయి జీవితం ఆదర్శనియమని రిపబ్లికన్ పార్టీ కొనియాడింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో సోమవారం ఈశ్వరీబాయి వర్ధంతి కార్యక్రమం శరత్ అధ్యక్షతన జరిగినది. ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రిలాన్స్ జర్నలిస్ట్ మాకా రాజేంద్రన్ ముఖ్య అతిది గా పాల్గొన్నారు. కార్యక్రమంలో సఖిలే పథ్వీరాజ్, కవి, బి. శ్రీను, పొద్దువాకా భీమారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిన్నతరహా పరిశ్రమలపై అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

మండలకేంద్రం మహిళా సమాఖ్య కార్యాలయంలో జిఎం ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఇ వర్క్‌షాప్ నిర్వహించి అవగాహన కల్పించారు. మంగళవారం జిల్లా ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర ప్రసాద్ పాల్గొని ఎం ఎస్ఎంఇ, పిఎంఇజిపి పెద్ద తరహా లోన్లు, పరిశ్రమల ఏర్పాటు, అనుమతి పొందే విధానం, అభివృద్ధి సాధించే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోనసీమ ముఖ ద్వారం రావులపాలెం మండలంలో అనేక ఇండస్ట్రియల్, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని స్థానికంగా ఉన్న డ్వాక్రా సంఘాల మహిళలకు ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ ప్రాంతంలో లభ్యమయ్యే అనేక ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతున్నాయని, స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటయితే ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుందని సూచించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంఎస్ఎంఇ, పిఎంఇ జిపి లబ్ధిదారులకు ఉద్యం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు, ఎపిఒ పి.అలివేలు మంగమ్మ, వ్యాపారులు, డ్వాక్రా యానిమేటర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌మిల్లు పరంపర కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పరంపర-1, 2 లో ఉద్యోగాలు పొందిన తమను మిల్లు కార్మిక నాయకుడు చిట్టూరి ప్రవీణ్ చౌదరి, మాజీ ఎంపీ భరత్, మిల్లు యాజమాన్యం మోసం చేశారని పరంపర కార్మికులు ఆరోపించారు. పరంపర స్కీంలో పేపరు మిల్లులో ఉద్యోగాలు పొందిన 111 మంది యువ కార్మికులు మంగళవారం మిల్లు మెయిన్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. సమానపనికి సమాన జీతం ఇవ్వాలని, చీకటి ఒప్పందం రద్దు చేయాలని, యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని, స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పరంపర కార్మికుడు కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ తమ తలిదండ్రులు 40 ఏళ్ళపాటు మిల్లులో ఉద్యోగాలు చేశారని ప్రవీణ్ చౌదరి వారిచేత వీఆర్ఎస్ తీసుకునేలా చేసి ఆ ఉద్యోగం తమకు ఇస్తామని చెప్పి పరంపర-1, 2 లో ఉద్యోగాలు వేయించారని చెప్పారు. కొందరి దగ్గర రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు డబ్బు తీసుకున్నారని చెప్పారు. యాజమాన్యం ఇచ్చిన నియామకం ఉత్తర్వుల్లో రెండేళ్ళు ట్రైనింగ్ అని ఆ సమయంలో నెలకు రూ.13,000 ఇస్తారని, తర్వాత నెలకు రూ. 29 వేలు జీతం అని చెప్పారని అయితే ట్రెనింగ్ సమయంలో నెలకు రూ. 8 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అయితే 23 రోజులు సమ్మె జరగడంతో మరో ఆరు నెలలు ట్రైనింగ్ పెంచారని పూర్తయ్యాక నెలకు రూ. 18 వేలు ఇస్తున్నారని ఇది తమను మోసం చేయడమేనని మండిపడ్డారు. యాజమాన్యాన్ని అడిగితే తమకు సంబంధం లేదని, వెళ్ళి ప్రవీణ్ చౌదరిని అడగండని చెప్పి తప్పించుకుం టున్నారన్నారు. ప్రవీణ్ చౌదరిని నిలదీస్తే తనకు సంబంధం లేదని, ఆ డబ్బు అప్పుడు ఎంపీగా ఉన్న మార్గాని భరత్, మిల్లుకు చెందిన ముఖేష్ జైన్, జయకృష్ణ తదితరులకు ఇచ్చానని చెబుతున్నాడని కల్యాణ్ వివరించారు. ఈ పరంపర అగ్రిమెంటు సమయంలోనే అప్పటి ప్రతిపక్ష నేత ఇప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందుగానే తమను హెచ్చరించారన్నారు.

విద్యావేత్త రుద్రయ్యచౌదరికి ఘన నివాళి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్యక్రమంలో పాల్గొన నల్లమిల్లి శేషారెడ్డి తదితర ప్రముఖులు

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమానికి రుద్రయ్య చౌదరి శిష్యుడు, ప్రముఖ విద్యావేత్త, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ ప్రజా వైద్యులు, చెలికాని స్టాలిన్, టిడిని నాయకులు గరికపాటి సూర్యనారాయణమూర్తి ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. తొలుత గరికపాటి రుద్రయ్య చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సభాధ్యక్షుడు పి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు రూపొందించిన డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి ఒక మరపురాని జ్ఞాపకం విద్యా భారతి సేవలో విశిష్ట అంకం అనే కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా రుద్రయ్య చౌదరి గౌరవార్థం మోడరన్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జివి.రావు మాట్లాడుతూ మోడరన్ జూనియర్ కాలేజీ గరిగిపాటి రుద్రయ్య చౌదరి పేరు మీదగా నిర్వహించడం తమకు దక్కిన అదష్టమని పేర్కొన్నారు. అనంతరం పబ్లిక్ పరీక్షలలో టౌన్ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ తరపున నగదు పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథి నల్లమిల్లి శేషారెడ్డికి 'ఆదిత్య మహారథి కేరాఫ్ విద్యా వారధి" పురస్కారం అందజేశారు. శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య విద్యాసంస్థల యూనివర్సిటీగా రూపాంతరం చెందడంలో రుద్రయ్య చౌదరి భావజాలం తనకు ఉపకరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.మోడరన్ జిఆర్‌సి కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, విద్యావేత్త జె.దుర్గాప్రసాద్, డాక్టర్ సి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGED

I,UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy Kallem ,D.No.3-101,NH-16,ISTS Womens Engineering College,Rajanagaram Mandal,East Godavari Dist-Andhra Pradesh-533294.I have changed my name from KALLEAM UPENDAR REDDY (Old name) to UPENDER REDDY KALLEM (New Name) hence forth iam being called UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy Kallem, for all purposes.

CHANGE OF NAME

I, MOHAMMAD REHANA, W/o Mohammad Yeesu, and Residing at 7-3-33/3, Big Maseed Street, Nidadavole, E.G.Dist., I have Changed my name from MOHAMMED REHANA (OLD NAME) to MOHAMMAD REHANA (NEW NAME). Henceforth I am being called as MOHAMMAD REHANA for all purposes.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి మరియు
శ్రీ సీతారామస్వామి దేవస్థానం
కోటిలింగాలపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు
ది. 23-02-2025 ఆదివారం నుండి
ది.27-02-2025 గురువారం వరకు

కళ్యాణ మహోత్సవము ది. 23-02-2025 ఆదివారం రాత్రి గం.8-01ని॥లకు
మహాశివరాత్రి ది. 26-02-2025
రథోత్సవం ది. 26-02-2025 మధ్యాహ్నం గం.2-35ని॥లకు
శ్రీ పుష్పోత్సవము ది. 27-02-2025 రాత్రి 7.30 ని॥ల నుండి

శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుచున్న పూజా కార్యక్రమాలు
* ప్రతీ సోమవారం సాయంకాలం ప్రదోషకాల సమయంలో స్వామి వారికి పంచామృత అభిషేకములు జరుగును. టిక్కెట్ వెల రూ.100/-లు
* ప్రతీ అమావాస్య తిథి నాడు ఉదయం 7 గం॥లకు కాలభైరవస్వామికి అఘోర పాశుపత అభిషేకం, అఘోర పాశుపత హోమం జరుగుచున్నవి.
* ప్రతీనెలా బహుళ అష్టమి రోజు ఉదయం 8 గం॥లకు శ్రీ కాలభైరవస్వామికి అభిషేకం జరుగును.
* ప్రతీనెలా శుద్ధ ఏకాదశి రోజు శ్రీ కోటిలింగేశ్వర స్వామికి అభిషేకం జరుగుచున్నవి.
* ప్రతీ సంవత్సర వచ్చు మహాశివరాత్రి రోజు రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాల సమయంలో శ్రీ కోటిలింగేశ్వర స్వామి వార్కి ప్రత్యేక అభిషేకములు జరుగుచున్నవి. టిక్కెట్ వెల రూ. 200/-లు
* ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాలంలో అఘోరపాశుపత హోమం, అభిషేకం, అన్నంతో అభిషేకం జరుగుచున్నవి.

కావున భక్తులు యావన్మంది శ్రీ స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.

గమనిక:- శ్రీ స్వామి వారి ఆలయంలో అర్చకులు, పురోహితులు ద్వారా జరిపించుకొను పూజా కార్యాక్రములకు కూడా దేవస్థానం కౌంటర్ నందు సొమ్ము చెల్లించి టిక్కెట్లు పొందవలెను. టిక్కెటు లేని పూజా కార్యక్రమములు జరుగలేనట్లుగా భావించవలెను.

ఇట్లు
శ్రీ స్వామివారి సేవలో
కార్యనిర్వాహణాధికారిణి,
ఆలయ అర్చకులు మరియు సిబ్బంది

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఓ.సి. 474/2024-ఏ1 — తేది: 25-02-2025

2025-2026 జనరల్ మార్కెట్ - రోడ్డు మార్జిన్‌లు, పశువుల వారపు సంత, మేకల కబేళాలలో ఆశీలు వసూలుకు బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు చెందిన 1) జనరల్ మార్కెట్ - రోడ్ మార్జిన్లు 2) పశువుల వారపు సంత, 3) కబేళా యందు మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకునే హక్కునకు తేదీ 05-03-2025 బుధవారం ఉదయం గం॥ 11.00 లకు మునిసిపల్ కార్యాలయములో కమిషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

బహిరంగ వేలములో పాల్గొనే వారు గెజిట్ నోటిఫికేషన్ నెం. 9/2025, తేది. 06-02-2025 నందలి నియమ నిబంధనలకు లోబడి బహిరంగ వేలం నందు పాల్గొనవలెను. లీజు షరతులకు లోబడి ఈ క్రింది తెలిపిన ధరావత్తు సొమ్ము చెల్లించి ఇందులో ఉదహరించిన సాల్వెన్సీ సర్టిఫికెట్ (2025 సంవత్సరములో ఇవ్వబడినది) ఆస్తి దస్తావేజు నకళ్ళు ఎంకంబరెన్సు సర్టిఫికెట్ దాఖలు చేసి (E.C 2025 సంవత్సరములో ఇవ్వబడినది) బహిరంగ వేలములో పాల్గొనవలెను మరియు ధరావత్తును కేవలం నగదు రూపంలో మాత్రమే చెల్లించవలయును.

వ. నెం.	వేలము వివరములు	చెల్లించవలసిన ప్రాథమిక ధరావత్తు	సాల్వెన్సీ విలువ మునిసిపాలిటీ ద్వారా గాని లేదా తహశీల్దారు వారిచే సమర్పించవలసిన విలువ
1	జనరల్ మార్కెట్ (కూరగాయలు, చేపల మార్కెట్, వారపు సంత, రోడ్డు మార్జినులలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 3,10,000/-	రూ. 3,00,000/-
2	పశువుల వారపు సంత, (పశువుల సంత మరియు ర్యాంపు (దిమ్మ) పైన, పశువుల సంతలో పేడ పోగుచేసుకొనే హక్కు మరియు సంత దుకాణాలపైన రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 1,10,000/-	రూ. 3,00,000/-
3	కబేళాలో కోళ్ళు, మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు	రూ. 35,000/-	రూ. 1,00,000/-

సం/- **నామ కనకారావు**
కమిషనరు, పిఠాపురం పురపాలక సంఘం

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada
E.P. No. 23/2024 in O.S. No. 30/2018

Between:
Sathi Ganapathi Reddy ...DHr/ Plaintiff
AND
Konna Surya Kumari ...JDr/ Defendant

To:
J.Dr: Konna Surya Kumari, W/o. K.Srinivas, Hindu, aged 31 years, Occ: Business, Siranya Residency, D.No. 7-285, Anand Gas Agency Gowdan (Bharat Gas), Maruthi Nagar, Thimmapuram, Kakinada Rural Mandal, Kakinada, E.G.Dist.,

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 10-03-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మేడపాటి రామారెడ్డి
అడ్వకేట్, డోరు నెం. 23-7-7/1
దుగ్గిరాల వారి వీధి, కాకినాడ
సెల్: 90594 29999

II ADDL. SENIOR CIVIL JUDGE COURT, KAKINADA.
E.A.NO. 26/2024 IN E.P.NO. 57/2014 IN O.S.NO. 434/1993

Petitioners/DHR's:-
MULASA SATYANARAYANA (Died) & Ohters
and
Respondents/JDR's:
M/s. Kathika Nageswararao & Others. (KNR & Others) Firm Rep. by its Managing Director Kathika Nageswararao and Others.
7th Respondent:- Kathika Nageswararao, S/o. Subbarao, D.No. 57-3-40, Yesuvari Street, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథములో 7వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారాను,పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 13-03-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజున **ఉదయం గం. 10.30 ని.ల.కు** మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ వాదన తెలియపర్చుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

BINDU SREE VEMURI
MVJR ASSOCIATES, Advocates
Kakinada. Dt.24-02-2025
Flat No. B-1, Pydah Heights - II, Ungaralavari Street, Salipeta, Kakinada. Cell: 9491624206

<u>నోటీసు</u>

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003

Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరమ్మ (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)

-పిటీషనర్లు/ వాదులు

మరియు

1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి
5. కుమారి గుడిమెట్ల రేవతి & ఇతరులు

-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు: 5వ రెస్పాండెంటు: కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 03-03-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 03-03-2025

శ్రీ నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు — అడ్వకేట్, కొవ్వూరు
తేది:21-02-2025 — సెల్:9440380773

<u>ప్రకటన</u>

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 17/2025
E.P. No. 13/2024
O.S. No. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others ...Petitioners/ DHr's
AND
Raparthi Govindarajulu & Others ...Respondents/ JDr's

R-13: Kondeti Satyavathi, W/o. Venkata Rao, age 56 years, House wife, Komaragiri Village, U.Kothapalli Mandal, E.G.Dist., Presently Kakinada District, A.P.

R-19: Jagu Naga Lakshmi, W/o. Subba Rao, age 48 years, House wife, Tallarevu Village, Tallarevu, Jaggampeta, Jaggampeta Mandal, Kakinada District, A.P.

R-20: Kosireddi Veerraju, S/o. Ganga Raju, age 50 years, Cultivation, Gollaprolu Village, Gollaprolu Mandal, Kakinada District, A.P.

పై నెంబరు దావాలో పై నెంబరు E.P. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 లకు ఆర్డరు 21, Rule 22 C.P.C. ప్రకారం నోటీసులు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 JDr's కు హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 04-3-2025న వేసినారు. కావున పైన ఉదహరించిన R13, R19, R20 JDr కు పై కోర్టులో పై E.A. లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా అయిన **ది. 04-3-2025న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 04-3-2025

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం — అడ్వకేట్ టు పిటీషనర్లు/ DHr's
24-2-2025 — పిఠాపురం, కాకినాడ జిల్లా